ChimataMusic.com
Patha Patala Parnasala

# తనువా.. ఉహూ.. హరిచందనమే

చిత్రం: కథానాయకురాలు (1970)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: ఆకుల అప్పల రాజ్

గీత రచయిత:

---

పల్లవి:

తనువా.. ఉహూ.. హరిచందనమే

పలుకా.. ఊహూ.. అది మకరందమే

తనువా.. ఉహూ.. హరిచందనమే

పలుకా.. ఉహూ.. అది మకరందమే

కుసుమాలు తాకగనే నలిగేను కాదా ఈ మేను.. నలిగేను కాదా నీ మేను!

ChimataMusic.com
Patha Patala Parnasala

తనువా.. ఉహూ.. హరిచందనమే

పలుకా.. ఉహూ.. అది మకరందమే

కుసుమాలు తాకగనే నలిగేను కాదా ఈ మేను.. నలిగేను కాదా నీ మేను!

తనువా.. ఉహూ.. హరిచందనమే

చరణం 1:

నీ సోయగాలు కనుసైగ చేసే.. అనురాగలతలు బంధాలు వేసే

ఉ హూ..

ఆ..

ఓ హో!

నీ సోయగాలు కనుసైగ చేసే.. అనురాగలతలు బంధాలు వేసే

హరివిల్లునై ఈ విరిబాణమే.. హరివిల్లునై ఈ విరిబాణమే..

గురిచూసి హృదయాన విసిరేయనా..

నిన్ను చేరనా.. ఊ.. మురిపించనా

తనువా.. ఉహూ.. హరిచందనమే

పలుకా.. ఉహూ.. అది మకరందమే

కుసుమాలు తాకగనే నలిగేను కాదా ఈ మేను.. నలిగేను కాదా నీ మేను!

చరణం 2:

నీ కోసమే ఈ నవపారిజాతం విరబూసి నీ ముందు నిలిచిందిలే

ఆ ఆఆ..

ఆ ఆఆ..

ఆ ఆ ఆ ఆ

నీ కోసమే ఈ నవపారిజాతం విరబూసి నీ ముందు నిలిచిందిలే

ChimataMusic.com

మధుపాయినై మరులూరించనా.. మధుపాయినై మరులూరించనా

Purna Paruta Parnasala

ఉయ్యాల జంపాలలూగించనా..

లాలించనా.. ఆ.. పాలించనా

తనువా..

ఉహూ.. హరిచందనమే

పలుకా..

ఊ హూ.. అది మకరందమే

కుసుమాలు తాకగనే నలిగేను కాదా ఈ మేను.. నలిగేను కాదా నీ మేను!